www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | గురువారం | 07 నవంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00




## 131 ఏళ్ల చరిత్ర తిరగరాసిన ట్రంప్

## రెండోసారి అమెరికా అధ్యక్షపీఠం కైవసం

- ప్రత్యర్థి కమలా హ్యారిస్ పై భారీమెజార్టీతో గెలుపు
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్ హౌజ్కు రాక
- డోనాల్డ్ ట్రంపు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు
- అగ్రరాజ్య ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు
- ఏకంగా ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నిక

హైదరాబాద్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరి కాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయన కు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలి సారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రం ప్నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంప గుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి. అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమొక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా

2 లో

## దేశ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి





### నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల వర్సిటీ విద్యార్థులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రెండో విడతగా మరికొన్ని నియోజకవర్గాలకు మంజూరు చేయబోతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినీ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంపుతో పాటు విద్యా వ్యవస్థ ప్రక్షాళన వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతి రోజున 15 వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం చేపట్టబోతున్నట్టు ప్రకటించారు. ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజకవర్గాల నుంచి మహాత్మా జ్యోతిబా పూలే, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పాఠశాల, కళాశాల విద్యార్థులు డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో



2 లో

## నోటీసు లేకుండా ఇళ్లు కూల్చే అధికారం ఎవరిచ్చారు?

న్యూఢిల్లీ,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటిని కూల్చివేయడమేంటని సంబంధిత అధికారులను ప్రశ్నించింది. బాధితుడికి రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదే శాలు జారీ చేసింది. 2019లో రోడ్డు విస్తర ణలో భాగంగా మహారాజ్గంజ్ నివాసి మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్ ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఇంటిని ఖాళీ చేయమంటూ అతడికి ఎలాంటి నోటిసులను పంపించకుండానే ఈ చర్యలకు ఉపక్రమించారు. తనకు న్యాయం చేయ మని కోరుతూ బాధితుడు సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. నాడు దాఖలైన పిటిషన్పై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అధికారులు చర్యపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు ఇవ్వకుండా సౌండ్ స్పీకర్ ద్వారా ఇంటిని ఖాళీ చేయమని చెప్పడం



ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. అధికారులు చర్య అన్యా యమంటూ మండిపడింది. బాధితుడికి నష్టపరిహారంగా రూ.25 లక్షలను అందిం చాలంటూ సంబంధిత అధికారులను ఆదే శించింది. కూల్చివేతకు కారణమైన అధి కారులు, కాంట్రాక్టర్లపై విచారణ జరపడంతో పాటు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## హైడ్రాపై బ్యాంకర్లు ఆందోళన చెందొద్దు

### స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి

### బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అను మతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భ ట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాం కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివ రించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ ని యంత్రణ, అక్రమార్కులు పార్కులు, సం "స్థలు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అం దించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమా వేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుం బాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంక ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రంలో వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే



### అధికారులు ఆడించినట్లు ఆడితే చర్యలు : కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చే తెలంగాణ భ ది మా ప్రభుత్వమే.. అధికా రులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవం త్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరువాత మూల్యం చెల్లం ఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే

మిగతా 2 లో..

# రిపబ్లికన్ల ఘనవిజయం



తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేవి పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్ నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంపును విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో డెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెళ్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్ ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమోక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అధినేతల శు భాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంపు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు. 130 ఏళ్ల తరువాత మూసారి పోటీలో విజయం రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టబోతున్న ట్రంప్.. ఓ సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు వరుసగా రెండోసారి విజయం సాధించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే, ఒక నేత అధ్యక్ష పదవి చేపట్టి.. మళ్లీ రెండోసారి ఎన్నికల బరిలో దిగి పరాజయం పాలై మూడోసారి పోటీ చేసి గెలుపొందిన సందర్భాలు చాలా తక్కువ. గత 130 ఏళ్ల అమెరికా చరిత్రలో అలాంటి పరిణామం ఇప్పటి వరకూ చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ఆ రికార్డును ట్రంప్ సాధించబోతున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. ట్రంప్ మెజారిటీ సీట్లను సాధించినట్లు అమెరికా మీడియా పేర్కొంది. కమలా హారిస్ కేవలం 224 ఓట్ల వద్దే కొనసాగుతున్నారు. దీంతో రెండోసారి ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టేందుకు అడుగు దూరంలో ఉన్నారు. ఈ పరిణామాలతో దాదాపు 132 ఏళ్ల తర్వాత సరికొత్త చరిత్ర లిఖించబోతున్నారు. అంతకుముందు గ్రోవెర్ క్లీవ్ ల్యాండ్ 1884 ఎన్నికల్లో గెలుపొంది అధ్యక్ష పదవి చేపట్టారు. ఆ తర్వాత నాలుగేళ్లకు అంటే 1888 మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. అయితే, ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1992లో మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. ఆ ఎన్నికల్లో గెలుపొంది రెండోసారి అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఇప్పటి వరకూ ఇలాంటి పరిణామం చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ట్రంప్ ఆ ఘనత సాధించబోతున్నారు. గ్రోవెర్ క్లీవ్లాండ్ తర్వాత యూఎస్ ఎన్నికల్లో ఈ విధంగా గెలుస్తున్న రెండో వ్యక్తిగా ట్రంప్ నిలవనున్నారు. ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాల్లో ఇండియన్ అమెరికన్లు జోరు చూపించారు. ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఖ్య ఐదుగాఉండేది. శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి విజయం దక్కించుకున్నారు. వారితో పాటు న్యాయవాది అయిన సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ తరఫున గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మైక్ క్లాన్సీపై విజయం సాధించారు. ఈ సరికొత్త విజయంతో సమోసా కాకస్ అంటే ప్రతినిధుల సభ, సెనెట్కు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్ సభ్యుల సంఖ్య ఆరుకు చేరింది. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డాక్టర్ అమిబెరా మరోసారి బరిలో నిలిచి, ఏడోసారి విజయం సాధించారు. 59 ఏళ్ల అమి 2013 నుంచి ఈ స్థానంలో విజయం సాధిస్తున్నారు.

## దేశ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వారితో ముఖాముఖి మాట్లాడారు. విద్యా రంగంలో చేపట్టిన సమూల మార్పులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎంగారు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతోనే డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని చెబుతూ విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ, 21 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడం. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వచ్చే విద్యా సంవత్సరంలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం. చదువుతో పాటు నైపుణ్యత ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్పు. క్రీడల పట్ల కూడా విద్యార్థులను ప్రోత్సహించాలి. ఒలింపిక్స్ క్రీడలు లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం. వ్యసనాలకు బానిసలైతే జీవితాలు నాశనమవుతాయి. మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి. ఈనాటి విద్యార్థినీ విద్యార్థులంతా భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాంరెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కాలే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే



హైదరాబాద్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారికి వివరించారు. ఈ సర్వే ప్రక్రియకు సంబంధించిన అన్ని అంశాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి గారు రాజ్‌భవన్‌లో గవర్నర్ గారితో భేటీ అయ్యారు. 2025 లో దేశ వ్యాప్తంగా చేపట్టబోయే జనగణనలో తెలంగాణ తరహాలో కుల గణనను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సీఎంగారు గవర్నర్ ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని సీఎంగారు చెప్పారు. గవర్నర్ ని కలసిన వారిలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఉన్నారు.



## రాష్ట్రంలో వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే

ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర రాఘవ కన్స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ.5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ అఫ్ ఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు.

## ట్రంప్‌కు మోడీ శుభాకాంక్షలు



**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్విట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు.**

# సమగ్ర సర్వేకు ప్రజల సహకరించాలి

**- జడ్పీ సీఈవో మండల స్పెషల్ ఆఫీసర్ స్వప్న**





హత్నూర,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ లో ఇంటింటి కుటుంబ సర్వేను జడ్పీ సీఈవో మండల స్పెషల్ ఆఫీసర్ స్వప్న బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా పూర్తి వివరాలు ప్రభుత్వం చేపట్టనున్నట్లు ఆమె అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరాలనే ఉద్దేశంతోనే సర్వే నిర్వహించడం జరుగుతుందని, అందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి గాని, ఎంపీడీవో దృష్టి గాని, తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభించి గోడలకు స్టిక్కర్స్ అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, దుర్గం గౌడ్, సుధాకర్ రెడ్డి, కొన్యాల సతీష్, బిట్ల మహేష్,సాయికుమార్, అజీజ్, ఇబ్రహీం, ధనుంజయ గౌడ్, అంగన్వాడి టీచర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక




హత్నూర,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దేవుని గుట్ట తండాలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రామచందర్ తెలిపారు. అధ్యక్షులుగా బానోత్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా నర్సింగ్ లోకనాథం, జ్యోతి, కార్యదర్శులుగా గంగరాజు, పద్మారావు, వెంకటేశం, ప్రసన్న, జిల్లా కౌన్సిలర్ గా గణేష్, రజిని, గణేష్, గౌసోద్దీన్, మల్లప్ప, నరేష్, మాధురి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా నరేష్, సభ్యులుగా వేణుగోపాల్, ప్రవీణ్, అకాడమిక్ కన్వీనర్ గా వాసవి, సభ్యులుగా శ్వేత, జీవోల కమిటీ కన్వీనర్ గా సత్యనారాయణ, సభ్యులు ప్రేమలత, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ గా మంజుల, సభ్యులు సంధ్యారాణి, ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు రవీందర్, మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దావకానకు భూమి పూజ



హత్నూర,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామంలో పల్లె దావకానకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ పర్విన్ షేక్ బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి పల్లె దావకానులకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి గ్రామంలో పల్లె దావకానలు ఉండాలనే సంకల్పంతో పక్కా భవనాలను నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పల్లె దావకానల వల్ల గ్రామాలలో ఉన్నటువంటి వృద్ధులకు వికలాంగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అన్నయ్య గారి రామచంద్రారెడ్డి, బైసాని వెంకటేశం గుప్తా, పూసల సత్యనారాయణ గౌడ్, సురేందర్ గౌడ్, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, సంజీవరెడ్డి, కోటంల వెంకటేష్, పాతూరి రమేష్, కోర ప్రభుకృష్ణ, పంచాయతి కార్యదర్శి నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ధాన్యం కొనుగోళ్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి**
**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దని, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం. కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా టేక్మాల్ మండలం ఎల్లుపేట్ లోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ శ్రీనివాసరావు, తాసిల్దార్ తో కలిసి సందర్శించిన కొనుగోలు సమర్థవంతంగా నిర్వహణకు పలు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, టేక్మాల్ తాసిల్దార్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

**- ప్రభుత్వం రూపొందించిన ఫారంలో అన్ని వివరాలు సేకరించాలి**
**- సమగ్ర సర్వే విషయంపై విస్తృత ప్రచారం చేయించాలి**



మెదక్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం టేక్మాల్ తాసిల్దార్ తులసి రామ్, మండల అభివృద్ధి అధికారి విటల్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా గొల్ల అంజయ్య



జోగిపేట,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన గొల్ల అంజయ్య గారికి శాలువాతో సన్మనించిన పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకుని గోవర్ధన్, చక్రాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెతుకు సీమ వార్తకు స్పందన

**- ఎట్టకేలకు వరి ధాన్యాన్ని తూకం వేస్తున్న హమాలీలు**
**- స్పందించిన సంబంధిత అధికారులు**
**- తీవ్ర హర్షం చేస్తున్న రైతులు**




పుల్కల్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : వరి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు అనే శీర్షిక బుధవారం నాడు రావడంతో అట్టి వార్తకు స్పందించిన అధికారులు బుధవారం నాడు అట్టి కొనుగోలు కేంద్రాల్లో ఉదయం నుంచి ధూపం వేయడం ప్రారంభించారు. అంతేకాకుండా పిఏసిఎస్ ఆధ్వర్యంలో రెండు కాంతులను ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని తూకం వేస్తున్నారు. తూకం వేసిన వడ్లను వెంటనే లారీల ద్వారా వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ మీరు మా బాధను అర్థం చేసుకొని పత్రికల్లో ప్రచురించడం వల్ల ఒక్కసారిగా అధికారులు ఉలిక్కిపడి బుధవారం నాడు ఉదయం 8 గంటలకే కాంటాల ద్వారా రైతుల వడ్లను తూకం వేస్తున్నారు. అంతేకాకుండా తూకం చేసిన వడ్లను వెంబడే లారీలల్లో వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర హర్ష భావం వ్యక్తం చేస్తున్నారు. ఇక ముందు కూడా పత్రిక మిత్రులు రైతుల పక్షాన నిలబడి రైతుల బాధలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. ప్రజా సమస్యలను వెతికి తీయడంలో వెతుకు సీమ న్యూస్ పేపర్ ముందంజలో ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించిన పుల్కల్ రిపోర్టర్ సాదక్ అలీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



హత్నూర,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : మండల కేంద్రమైన హత్నూర శివాలయంలో బుధవారం అయ్యప్ప స్వాములు మహా అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కన్నయ్య గురుస్వామి ఆంజనేయులు గురు స్వాముల ఆధ్వర్యంలో ఆకుల మల్లికార్జున్, చరణ్ కన్నె స్వాములు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని శివాలయంలో నిర్వహించారు. అయ్యప్ప స్వామి పల్లకి ఊరేగింపు అనంతరం స్వామి వారికి అభిషేకములు పడిపూజ భజన సంకీర్తనలతో ఆ ప్రాంతమంతా శరణు ఘోషతో మారుమోగింది. ఈ పూజారి కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని

# సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్





నర్సాపూర్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన కుల గణన సర్వే ప్రారంభోత్సవంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చాము. ఇచ్చిన హామీని నేర వేరుస్తున్నాము. కుల గణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. ప్రజలు కూడా కుల గణనకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఈ నెల 6 నుంచి ఈనెల 8 వరకు మూడు రోజుల పాటు ఇండ్ల జాబితా నమోదు (హౌస్‌లిస్టింగ్) కార్యక్రమం చేపడుతారు అన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామం (ఆవాసం) పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తారు. వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా హౌస్ లిస్టింగ్‌లో నమోదు చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తారు. ఈ నెల 9 నుంచి ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్–1, పార్ట్–2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌కు తెలపాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ ఎంపీడీఓ, రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలంతో వాహనాలను తనిఖీ



ముని పల్లి,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశా అనుసారం కంకోల్ టోల్ ప్లాజా వద్ద పోలీస్ సిబ్బంది హనాలను తనిఖీ చేయడం జరిగింది. అక్రమ గంజాయి, నార్కోటిక్స్, డ్రగ్స్ ల గురించి మెగా వేకిల్ చెకింగ్ నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం రాజేష్ నాయక్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాల నిలుపుదలతో ప్రాణ సంకటంగా మారిన జాతీయ రహదారి



సదాశివపేట,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : స్థానిక పట్టణంలో బస్టాండ్ వద్దా జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపదాంతో వాహనాలకు, నడక దారిన వెళ్లే వారికి ప్రాణ సంకటంగా మారింది. ఈ వాహనల నిలుపుదల వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బంధులు పడుతున్నారు. ప్రజలు బస్సు గురించి బస్టాండ్ లోపలికి వెళ్లాలన్నా లేదా బస్సు దిగి జాతీయ రహదారి దాటి బయటికి రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిపై నిలుపుదల ఎక్కువగా ఉండటం వలన ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుండి 8 గంటల వరకు వాహనాల రాకపోకలు , నడక దారిన వెళ్లే వారికి ఇబ్బందికరంగా భయపడుతూ వెళ్లడం జరుగుతుంది. కాబట్టి ఇట్టి విషయంపై దానికి సంబంధించిన అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# నేడు వివిధ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

గుమ్మడిదల,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల, జిన్నారం మండలంలోని జిన్నారం, సోలక్ పల్లి, శివనగర్, బొంతపల్లి, దోమడుగు గ్రామాల్లో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 03:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎడిఈ దుర్గపరసాద్ తెలిపారు. వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు విద్యుత్ అంతరాయన్నికి సహకరించాలని కోరారు ఏఈ లు రవీందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# కుల గణన తోనే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొదటిసారి కుల గణన
- రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



సంగారెడ్డి కరస్పాండెంట్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ, పర్యావరణ, దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ లు అన్నారు. బుధవారం సమగ్ర కుటుంబ సర్వే ను సంగారెడ్డి పట్టణం విద్యానగర్ కాలనీలోని 31వ వార్డులో లో మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహాలు ప్రారంభించారు. స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం చేపట్టిందన్నారు. నెల రోజుల లోపే ఈ సర్వే పూర్తికానున్నట్లు తెలిపారు. 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ను నియమించి కుల గణన కార్యక్రమం చేపట్టినట్లు సంగారెడ్డి జిల్లాలో సుమారు నాలుగు లక్షల పైచిలుకు కుటుంబాలు కు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో 55 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నల ను వివిధ కోట రూపంలో ఎన్యుమరేటర్లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా కులగనలతో పాటు ఆయా కుటుంబాల సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో కులాలవారీగా, మతాలవారీగా, కుటుంబాల ఆర్థిక, రాజకీయ, సామాజిక, స్థితిగతులను ప్రభుత్వం తెలుసుకొని వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమాచారమంతా గోపంగా ఉంటుందన్నారు. సామాజిక లెక్క సరిగా ఉంటే మన హక్కులను మనమే పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు రెగ్యూలర్ గా చెల్లించాలంటూ కలెక్టరేట్ ముందు ధర్న





సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : గ్రామ పంచాయతీ కార్మికులకు రెగ్యూలర్ గా వేతనాలు చెల్లించాలంటూ కలెక్టరేట్ ముందు సీఐటీయూ ఆద్వర్యంలో ధర్న నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, ఇంటి పన్నులు తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారిగా పనిచేస్తున్నారని నేటికీ వీరికి కనీస వేతనం లేదన్నారు. గత ప్రభుత్వంలో పోరాటాల ఫలితంగా నెలకు రూ.9500 ఇస్తున్న ఇవి కూడా రెగ్యులర్ గా రావడం లేదని, దీనితో పెద కుటుంబాలు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. కనీస వేతనం ఈఎస్ఐ పీఎఫ్ ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతినెల రెగ్యులర్గా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో మరో పోరాటం సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు విద్యాసాగర్, బాబురావు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు సత్తయ్య, శంకర్, మహేష్, వీరేశం, ఇమ్మానియేల్, అశోక్, నగేష్, లక్ష్మి, రాములు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన వ్యాక్సిన్ యూనివర్సిటీ బృందం

కొండాపూర్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగరుపల్లి నందు వ్యాక్సిన్ యూనివర్సిటీ కంకోల్ వారి బృందం ఫ్యాకల్టీస్ బాల బాలికలకు ఎన్విరాల్మెంట్, మరియు బాలికలకు ప్రత్యేక అవసరాల గూర్చి తెలియపరచడమైనది. ప్రాథమిక విధులు ప్రాథమిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ మొదలగు అంశాల గురించి తెలియపరిచినారు .ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్, కిష్టయ్య, నరేందర్, శ్రీను, రాములు, నీలవేణి టీచర్, మంజుల, జ్యోతి, ఫ్యాకల్టీస్ రాజు అనిల్, సోనా, నవీన్ మొదలవారి బృందం, జనార్ధన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# టీచర్ల సంక్షేమానికి పాటుపడుతా

**- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి**



మెదక్,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : టీచర్ల సంక్షేమానికి పాటుపడుతానని మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మెదక్ లోని టిఎన్జిఓ భవన్ లో అయన విలేకర్లతో మాట్లాడారు. టీచర్ గా, పిఆర్టీయు నేతగా విఎంఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టానన్నారు. మరింతగా సేవ చేయడానికే పిఆర్టీయు అభ్యర్థి గా ఎమ్మెల్సీ గా పోటీ చేస్తునని తెలిపారు. 20 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయునిగా పనిచేసి ఇటీవల విఆర్ఎస్ తీసుకోవడం జరిగిందన్నారు. తాను పనిచేసిన పాఠశాలతో పాటు ఇతర పాఠశాలలో సైతం విఎంఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సుమారు 500 పాఠశాలలో వివిధ విద్యా సంబంధిత సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కేవలం కొన్ని పాఠశాలలకు పరిమితం కాకుండా తన ఉపాధ్యాయ వృత్తికి త్యాగం చేయగా 13 జిల్లాల్లో తన సేవలు అందించాలనే ధ్యేయంతో పిఆర్టియు అభ్యర్థిగా తనను ప్రకటించిందని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో చదివే బీద, బడుగు, బలహీన వర్గాల కోసం తాను పనిచేస్తానని ప్రకటించారు. 13 జిల్లాలో కమిటీలు వేసి పనులు చేయిస్తానని, ఒక అజెండాతో ముందుకు వెళతానన్నారు. తాను మెదక్ డైట్లోనే శిక్షణ పూర్తి చేసినట్లు వంగా మహేందర్ రెడ్డి తెలిపారు. మెదక్ తో మంచి అనుబంధం ఉందన్నారు. మెదక్లో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం, డైట్ లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. ప్రస్తా ఎమ్మెల్సీ రఘుతం రెడ్డి తో పాటు మరికొన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్య నాయక్, అసోసియేట్ అధ్యక్షులు, ఎల్. మల్లారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డీ, తాళ్ళ శ్రీనివాస్, ఇమ్మడి సంతోష్ కుమార్ తదితరులున్నారు.

---

# మెడికల్ కళాశాలకు బస్సు ప్రారంభం

**- ప్రారంభించిన మంత్రులు కొండా సురేఖ, దామోదర్**



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలకు సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన బస్సును బుధవారం రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జీ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలు ప్రారంభించారు. ఈ బస్సు అందుబాటులోకి రావడం వల్ల మెడికల్ విద్యార్థుల రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ఇది విద్యార్థుల ప్రయాణ సౌలభ్యానికి తోడ్పడుతుందని మంత్రులు తెలిపారు. సీఎస్ఆర్ నిధులు వినియోగించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెడికల్ కళాశాల సేవలు విస్తరించడానికి ఒక గొప్ప అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గీతామాధురి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# స్వతంత్ర సమరయోధుల ఆశయాల సాధనకై రిలే నిరాహార దీక్ష

సంగారెడ్డి,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద స్వాతంత్ర సమరయోధుల ఆశాల సాధనకై, ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్, మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, సంగారెడ్డి జిల్లా పి.ఎస్.ఎస్.ఎమ్ అధ్యక్షులు పి సంగమేశ్వర్, యువజన సంఘం నాయకులు వడ్ల శ్రీకాంత్ రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఫ్రీడమ్ ఫైటర్ల ఆశయాల సాధనకై పోరాడే సభ్యులు వివిధ ప్రజా సంఘాల సభ్యులు మాట్లాడుతూ స్వతంత్రము సాధించుకొని 75 ఏళ్లు గడిచినా కూడా తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్ల నుండి ప్రభుత్వ యంత్రాంగంలో రోజురోజుకు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం పెరిగిపోతుందని ఇట్టి విషయంలో త్వరలోనే ప్రభుత్వ యంత్రాంగంలో ప్రక్షాళన కొనసాగిస్తామని తెలియజేశారు. ముందు ముందు తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు రిలే నిరాహార దీక్షను పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్య విలువలు కాపాడి స్వతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ గారికి కేటాయించిన 10 పది ఎకరాల పట్టా సర్టిఫికెట్ ను ధరణిలో చేర్చి పట్టా పాస్ బుక్కులు మంజూరు చేసి ఫ్రీడమ్ ఫైటర్ ఆశయాల సాధనకై పిరమిడ్ ఆకృతిలో క్షేత్ర నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈరోజు రిలే నిరాహార దీక్షలో చేపట్టిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.




# సదాశివుని విగ్రహం ఏర్పాటుకు తలం కేటాయించాలి



సదాశివపేట,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివ పేట పట్టణం నుండి సంగారెడ్డి వెళ్లే దారిలో బైపాస్ పక్కన ఉన్న స్థలంలో సదాశివుని విగ్రహం ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని సదాశివపేట పట్టణంలోని మందిరాలకు, సమాజాలకు సంబంధించిన వారు బుధవారం మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ గారికి వినతి పత్రం అందించారు. సదాశివపేట చరిత్రకు అనుగుణంగా శివుడి విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాల వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర వీరేందర్ గౌడ్, నాగనాథ్, పాండు రంగా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మనోజ్ రెడ్డి, బస్వా రాజ్, రజినీకాంత్, కృష్ణారెడ్డి, అమ్రాది రాచన్న, మహేష్ స్వామీ, జైన్ మహావీర్, చందు స్వామి తదితరులు పాల్గొన్నారు.

---

# కంది ఐ ఐ టి వద్ద రోడు ప్రమాదం






కంది,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : కంది మండలం పరిది ఐ ఐ టి వద్ద రోడు ప్రమాదం లో ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టడం తో జహంగీర్ అనే ఏపి జీవిబి బ్యాంక్ ఉద్యోగి పటాన్ చేరు నుండి విధులు ముగించుకొని సంగారెడ్డి కు ఇంటికి వస్తుండగా ఆటో అదుపు తప్పి కింద పడి మంగళవారం నాడు అక్కడి కక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పూర్తి సమాచారం రూరర్ పోలీస్ వారి చే తెలియాల్సి ఉంది.

---

# సీపీఐఎం రాష్ట్ర మహా సభల లోగో ఆవిష్కరణ

**- బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతున్న కేంద్రం**
**- హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం**
**- సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 07 ( మెతుకు సీమ న్యూస్) : మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలోని సామాన్య ప్రజలను పట్టించుకోవడంలేదని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేవలం కిషన్ భవన్ లో సీపీఐఎం రాష్ట్ర నాలుగవ మాహా సభల లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఉన్నత విద్యా సంస్థ అయిన ఐఐటి, పారిశ్రామి ప్రగతికి చెందిన కంపెనీలు, వ్యవసాయానికి జీవనాధారమైన సింగూర్ ప్రాజెక్టు చిహ్నాలతో సీపీఐఎం రాష్ట్ర మహాసభల లోగోను తయారుచేసినట్లు ఆయన తెలిపారు. దేశంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ చాలా బలహీన పడిందన్నారు గతంలో అనుసరించిన ఆర్థిక విధానాలు తప్ప ప్రజలకు ఉపయోగపడే కొత్తదనం ఏమీ లేదన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేస్తూ బహుళ జాతి సంస్థల కాపలా కాస్తున్న పరిస్థితి ఉందన్నారు. నైపుణ్యం పేరిట అప్రెండ్ షిప్ విధానం అంటూ దోచి పెట్టాలని చూస్తుందన్నారు. ధరల పెరుగుదల భరించలేని స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి నియంత్రించడం లో ఘోరంగా విఫ్లమైందని విమర్శించారు. సంఘటిత అసంఘటిత రంగంలోని ప్రజలు ధరల్ని భరించలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన కేంద్రం మీ రమేష్ లెక్కపెడుతుందని మీన మేషాలు లెక్కిస్తుందని తుయబెట్టారు. అత్యధికంగా ప్రజలు ఉపయోగించే ఈ టమాట ఆలు ధరలు వందల రెట్లు పెరిగిపోయాయని పేర్కొన్నారు. భారాన్ని మోయలేక చితికిల పడుతున్న సామాన్యుల పరిస్థితిని పట్టించుకున్న పాపన్న పోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రం దారిలోనే నడుస్తుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రైతులు పండించిన పత్తి వరి ధాన్యం కొనుగోలు చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వివరిస్తున్నాయన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 - 28 తేదీల్లో జరగనున్నాయన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, తెలంగాణ ప్రజల సంక్షోభం పై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు, సీపీఐ ఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ సంగారెడ్డిలో జరిగే సిపిఐ ఎం రాష్ట్ర మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మహాసభల సందర్భంగా జనవరి 25న నిర్వహించిన తెలిపారు. సభకు ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు ఏం నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు రేవంత్ కుమార్, కృష్ణ, లలిత, నాయకులు అశోక్, నరసింహారెడ్డి, సునీతా తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే ను ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





నారాయణఖేడ్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మర్వడిగల్లి మరియు అంత్వర్ గ్రామం లో బుధవారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగానణన (సమగ్ర కుటుంబ సర్వే) ను ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పి. సంజీవరెడ్డి ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, రాజేష్, మాజిద్, హన్మ%శీ%డ్లు, రామ కృష్ణ, సంగమేశ్ పాటిల్, షారుఖ్ ఖాన్, మరియు సమగ్ర కుటుంబ సర్వే ఆదికరులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫార్మ్స్ పంపిణీ



కొండాపూర్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : జెడ్ పి హెచ్ ఎస్ కొండాపూర్ స్కూల్ లో గురువారం ఉచితం గా స్పోర్ట్స్ యూనిఫాం ఇవ్వడం జరుగుతుం ది కావున మిడియా ప్రతినిధులంతా ఉదయం 9:30 కి పాఠశాల ఆవరణంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కొండాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

---

# అధ్యాపకులకు రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమం






సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : స్థానిక ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరు లోని టీఎస్ కేసి ఆధ్వర్యంలో వివిధ జిల్లాలోని అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. అధ్యాపకులకు రెండు రోజుల శిక్షణా శిబిరాన్ని కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కళాశాలలో టీఎస్ కేసి పక్షాన సైబర్ అవేర్నెస్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డాటా అనలిటిక్స్ విషయంపై రెండు రోజుల శిక్షణా శిబిరం టీఎస్ కేసీ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ని కోఆర్డినేటర్ని అధ్యాపకుల్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు శిక్షణా పొందడం ద్వారా కావలసిన నైపుణ్యత సంపాదించి మరియు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన పెంచుకోవడం వల్ల వారికి విషయంపై పరిజ్ఞానం పెంచుకొని మరియు వారి వారి కళాశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి దోహదపడుతుందని ప్రస్తుతం ఈ విషయంపై ఈనాటి యువతకి తప్పకుండా శిక్షణ ఇచ్చేవారు కావాలని. ఈ శిక్షణా శిబిరం ద్వారా అధ్యాపకులకు కావలసిన పరిజ్ఞానాన్ని పొంది విద్యార్థులకు శిక్షణను అందజేయవలసిందిగా వారు కోరారు. మారుతున్న ప్రపంచీకరణకు అనుగుణంగా మారుతున్న టెక్నాలజీ అనుగుణంగా విద్యార్థులందరికీ అవగాహన కార్యక్రమం అందించవలసినటువంటి బాధ్యత అధ్యాపకులపై ఉందని మరియు దానికి కావలసిన శిక్షణ పొందాలని రాష్ట్రంలోని ప్రతి కళాశాలలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని మరియు ఇలాంటి టాపిక్స్ పై డిగ్రీ కరికులంలో చేర్చడానికి అవకాశం కలగాలని ఆ దిశగా మేధావులంతా పనిచేయాలని తద్వారా నేటి యువత ఒక ప్రపంచీకరణలో భాగంగా కావలసిన విజ్ఞానాన్ని పొంది ఒక పరిపక్వత పొందిన యువతగా మార్పు చెందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ కే టి ఎస్ కే సి కోఆర్డినేటర్ శ్రీమతి ఎం ప్రవీణ ప్రోగ్రాం సంబంధించిన రిపోర్టును సమర్పించారు. ఈ కార్యక్రమంలో తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రత్న ప్రసాద్, మహిళా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరుణ భాయ్ మరియు నీట్ ఫెసిలిటేటర్స్ శ్రీ జోసెఫ్ మిస్టర్ మయాంక్ మిస్టర్ అమిత్ రాజ్ మరియు శ్రీ భగవాన్ ముని స్టేట్ అప్రైజల్ మేనేజర్, శ్రీ రమేష్ జాదవ్ కోఆర్డినేటర్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ యోగి బాబు డాక్టర్ పూనమ్ కుమారి డాక్టర్ సురేష్ డాక్టర్ ఏ వెంకటేశం డాక్టర్ షరీఫ్ నియం డాక్టర్ బి.వి.రమణి డాక్టర్ మంజుశ్రీ డాక్టర్ సుజాత డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ కరుణకుమారి డాక్టర్ మల్లిక ఇతర అధ్యాపక మిత్రుడు మరియు వివిధ కళాశాల నుండి విచ్చేసిన 100 మంది శిక్షకులు పాల్గొన్నారు.

---

# గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పీ.జనార్దన్ రెడ్డి నియామకం

జహిరాబాద్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ డివిజన్ ఝరసంఘం మండల పరిధిలోని తుమ్మన్ పల్లి గ్రామ పంచాయితీ మధిర గ్రామం అయిన సంగం (కే) గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు గా పట్లోల జనార్దన్ రెడ్డి నియామకం అయినట్టు జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గారు బుధవారం రోజు ఝరసంఘం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటి ఇంటి కూల గణన సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత ఝరసంఘంలో ఏర్పాటు చేసిన కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగం కే గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గా పట్లోల జనార్దన్ రెడ్డి నీ నియమిస్తున్నట్లు ప్రకటించారు.



# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం లారీ స్వాధీనం




సంగారెడ్డి,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సివిల్ సప్లై అధికారులు స్వరూప మరియు సిబ్బంది కంకో ల్ టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్ నుండి గుజరాత్ రాష్ట్రం కు, వెళ్లే లారీని ఆపి చెక్ చేయగా పిడిఎఫ్ ప్రైస్ 199.30 క్వింటాల్స్ స్వాధీనం చేసుకొని మునిపల్లి పిఎస్ నందు దరఖాస్తు ఇచ్చినారు, ఇట్టి దరఖాస్తు పై ఎస్సై ఎం రాజేష్ నాయక్ లారీ ఓనర్ పై మరియు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు

---

# ధర్నాకు బయలుదేరిన మాజీ సర్పంచ్ ముందస్తు అరెస్ట్




కొండాపూర్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : ధర్నాకు బయలుదేరిన మాజీ సర్పంచులను కొండాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు అభివృద్ధి పనులు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని చలో హైదరాబాద్ బయలుదేరిన మాజీ సర్పంచులు కొండాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రుక్మోదిన్ మాట్లాడుతూ సర్పంచుల పదవి కాలం ముగిసి పది నెలలు అయినప్పటికీ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లతో అభివృద్ధి జరగడం లేదని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షఫీ నరసింహులు ఫయీం ముందేఅరెస్టు చేసిన కొండాపూర్ ఎస్సై హరి శంకర్ గౌడ్ హెడ్ కానిస్టేబుల్ ముస్తఫా ముందే అరెస్టు చేశారు.

---

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ మహా రెడ్డి భూపాల్ రెడ్డి



కల్హేర్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : కల్హేర్ మండల కేంద్రానికి చెందిన గాండ్ల సంగయ్య కుమారుడు సంజీవ్ కుమార్ వివాహం పిట్లంలోని సాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు నరసింహ గౌడ్, లింగయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

---

# తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం పార్టీ శ్రేణులతో కలసి ఆ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించడంతో పాటు వేద ఆశీర్వచనం అందజేశారు. తదానంతరం టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలసి, టీటీడీ చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, మామిళ్ళ రాజేందర్, కొండల్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com